క్లుప్తంగా

కరాటేలో వెండి పతకాలు



మహబూబాబాద్ అర్బన్: గోవాలో జరిగిన అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లికి చెందిన మహమ్మద్ సానియా అండర్–10 విభాగంలో రెండు వెండి పతకాలు సాధించిందని కరాటే అకాడమి మాస్టర్ ఎండీ. అమీర్‌పాషా శనివారం తెలిపారు.

ఆర్థికసాయం



గూడూరు: మండల కేంద్రానికి చెందిన అలువాల రాంబాబు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెల్సుకున్న మృతుడి బాల్య మిత్రులు శనివారం రాంబాబు కూతురు కృపా పేరుపై రూ.35 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందించారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల పీరయ్య, సయ్యద్ కరీంపాష, మహ్మద్ రహీంపాష, మేడి ప్రవీణ్, ఆశ, సదానందచారి, యాకయ్య, వీరస్వామి, ప్రభాకర్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన బొజ్జన్నపేటకు చెందిన బేతమల్ల ప్రేంసాగర్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు శనివారం గ్రామానికి చెందిన కొందరు యువకులు రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన బేతమల్ల రమేశ్, గిరిప్రసాద్, బేతమల్ల వెంకటేస్, సిల్వర్ వెంకన్న, కురంది మధు, చింతమల్ల యాకయ్య, బూరుగుల అశోక్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు మంచి భోజనం అందించాలి



దంతాలపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాలనుసారం మంచి భోజనం అందించాలని తొర్రూరు ఆర్డీఓ గణేశ్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దముప్పారం ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఉన్న వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దారు కాటం చంద్ర రాజేశ్వర్, ఎంఈఓ శ్రీదేవి, ఆర్ఐ నాజీముద్దీన్ పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో దోపిడీని అరికట్టాలి

తొర్రూరు: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో దోపిడీని అరికట్టాలని పీవైఎల్ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను శనివారం డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించారు. డిసెంబర్ 15నుంచి 30 వరకు సంఘం ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయం సేకరిస్తామన్నారు. కార్యక్రమంలో ధరావత్ సంతోష్, ధర్మారపు యాకసోములు, మురళీ పాల్గొన్నారు.

నిధులు కేటాయించండి




తొర్రూరు: తొర్రూరు బస్టాండ్ సుందరీకరణ, ఇతర మౌళిక సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వాలు విఫలం

నర్సింహులపేట: ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫమయ్యాయని డిమాండ్ చేస్తు శనివారం కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. దేశ వ్యాప్తంగా కనీస వేతనం రూ.26వేలు చేయాలని, కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి కార్మికులను పర్మనెంట్ చేయాలని, అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గునిగంటి మోహన్, బండపల్లి వెంకటేశ్వర్లు, ఎనగండ్ల సామిరెడ్డి, పల్లెల్ల పాపారావు, మందుల యాకూబ్ పాల్గొన్నారు.


కోతుల నియంత్రణకు చర్యలు



గూడూరు: గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో వందల సంఖ్యలో ఉన్న కోతుల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు శనివారం మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు వాంకుడోతు కొమ్మాలునాయక్ చర్యలు చేపట్టారు. సొంతంగా రూ.4లక్షలకు జీపీ పరిధిలో ఉన్న కోతులన్నింటిని బోనుల్లో పట్టుకొని అటవీ ప్రదేశంలో వదిలేలా మాట్లాడారు. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్ అభినందించారు.

ట్రాఫిక్ సిగ్నల్ పనిచేస్తే ఒట్టు!

- తొర్రూరు మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా వాహనాల రాకపోకలు
- ట్రాఫిక్ జామ్‌తో జనాల ఇక్కట్లు
- పట్టింపు లేని అధికారులు



బస్టాండ్ సెంటర్‌లో పని చేయని ట్రాఫిక్ సిగ్నల్



అన్నారం రోడ్డులో..



అంబేడ్కర్ సెంటర్‌లో..

తొర్రూరు: ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిగ్నళ్లు కీలకం. వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తూ ప్రమాదాల బారినపడకుండా ఉండేందుకు తొర్రూరు పట్టణంలో వీటిని ఏర్పాటు చేశారు. అలాంటి కీలక వ్యవస్థ పని చేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మొదట్లో బాగానే ఉన్నా ఆ తర్వాత నిరుపయోగంగా మారడం గమనార్హం. పట్టణానికి వివిధ పనుల నిమిత్తం ఆయా ప్రాంతాల నుంచి వేలాదిమంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాఫిక్ సిగ్నళ్లు పని చేయకపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుంటున్నారు. పోలీసులు ఉంటే తప్ప వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంటుంది.

మూడు చోట్ల..

తొర్రూరు మున్సిపాలిటీ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్య తీవ్ర అవుతుందనే ఉద్దేశంతో రెండేళ్ల క్రితం రూ.15లక్షలు వెచ్చించి బస్టాండ్ సెంటర్, అన్నారం సెంటర్, అంబేడ్కర్ విగ్రహం కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లను బిగించారు. ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పని చేసిన దాఖలాలు లేవు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడం, సిగ్నళ్లు పని చేయకపోవడంతో వాహనదారులు, పాదాచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్..

తొర్రూరు మీదుగా ఖమ్మంకు, వరంగల్‌కు వెళ్లేందుకు జాతీయ రహదారి ఉంది. మహబూబాబాద్, నెల్లికుదురు, కేసముద్రం, తిరుమలగిరి, జనగామ, హైదరాబాద్‌కు సైతం తొర్రూరు మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కొంత కాలం కిందట ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకువచ్చారు. నిర్వహణ కొరవడి అవి కాస్తా అలంకారప్రాయంగా మారాయి. పట్టణంలో మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిగ్నళ్లు ఏ ఒక్కటీ పని చేయడం లేదు. ఏది ఏమైనా సిగ్నళ్ల పునరుద్ధరణకు ఇరు శాఖలు ముందుకు రావాలని, ట్రాఫిక్ కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు



మండలంలో వాహనాల సంఖ్య పెరిగింది. అదే సమయంలో ఆటోలు, వీధి వ్యాపారులతో కొంత ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ కట్టడిపై వ్యాపారులు, వాహనదారులు, స్థానికులకు అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్య కూడళ్లలో పోలీసు సిబ్బందిని నియమించి ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తాం. ట్రాఫిక్ సిగ్నళ్ల పునరుద్ధరణ బాధ్యత మున్సిపాలిటీ వారిదే.

– ఉపేందర్, ఎస్సై, తొర్రూరు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



కురవి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం కురవి, సీరోలు మండలాల్లోని నేరడ, సూదనపల్లి, అయ్యగారిపల్లి, కాంపల్లి, కొత్తూరు(సీ), సీరోలు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళేశ్వరం నీళ్లు లేకున్నా వరుణుడి దయతో పంటలు సమృద్ధిగా పండాయని పేర్కొన్నారు. 70శాతం మంది రైతుల రుణమాఫీ అయిందని, డిసెంబర్ చివరి కల్లా మొత్తం రైతులకు మాఫీ వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కురవి సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటివీరభద్రంగౌడ్, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, రామునాయక్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండలం వీరారం, ఎల్లంపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, తాజుద్దీన్, రాంసింగ్, గండి వీరభద్రం, నవీన్, యాదగిరి, లింగయ్య, జెట్టి రాములు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు



సంబురాలు చేస్తున్న బీజేపీ నాయకులు

మహబూబాబాద్ అర్బన్/తొర్రూరు/డోర్నకల్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కూటమి గెలుపు నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని బీజేపీ నాయకులు సంబురాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వద్దిరాజు రామచంద్రరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళీ, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్రీను, శ్యామ్‌సుందర్ శర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి, పల్లె కుమార్, రచ్చ కుమార్, మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్, లక్ష్మీనారాయణ, రెహమాన్, రాయల రాంబాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దివ్యాంగుల దీక్ష



దీక్షలో కూర్చున్న దివ్యాంగులు

మహబూబాబాద్: ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ పాషా డిమాండ్ చేశాడు. వికలాంగుల హక్కు పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి ఆరో రోజు చేరాయి. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పింఛన్ రూ.4వేల నుంచి రూ.6వేలకు పెంచాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. నాయకులు వినోద్ రెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, సహదేవ్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య



మాట్లాడుతున్న అల్వాల వీరయ్య

మరిపెడ రూరల్/మరిపెడ: వచ్చే ఏడాది జనవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరయ్య మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఎప్పటికైన నెరవేర్చకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత, కందాల రమేశ్, కొండ ఉప్పలయ్య పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

కేసముద్రం: ఈనెల 26న జరిగే దేశవ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలని వామపక్ష, రైతు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్మిక, రైతు సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, ఆవుల కట్టయ్య, నవీన్, శేఖర్, వెంకన్న, శివారపు శ్రీధర్, భాస్కర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ రూరల్: భగవాన్ శ్రీసత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో శనివారంఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపిరత్నం గంగాధర్‌నాథ్ దంపతులు అన్నదానానికి సహకరించారు. కార్యక్రమంలో వందనం కమల్‌కుమార్, చంద్రప్రకాష్, రామకృష్ణ, వెంకటయ్య, నాగేశ్వర్‌రావు, విద్యాసాగర్, రవీంద్రగుప్త పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రశాంతి నిలయంలో శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సత్యసాయిబాబా వేడుకల్లో జిల్లా సీఈఓ నర్మద పూజలో పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ



మాట్లాడుతున్న మురళీకృష్ణ

కురవి: విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి చేస్తున్నదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సంఘం మండల మహాసభ ఎం.ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వరంగ విద్యాసంస్థల బలోపేతానికి సంఘం కట్టుబడి ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. నూతన విద్యా విధానాన్ని అమలు చేయవద్దన్నారు. డిసెంబర్ 1న కురవిలో జిల్లా 5వ మహాసభ నిర్వహిస్తామని, సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యాకూబ్, మంజుల, హరినాయక్, రాజశేఖర్, శైలజ, ప్రదీప్, మాధవి, సురేష్, బాబు, సలీం, రమ్య, బాలరాజు, వరప్రసాద్ పాల్గొన్నారు.

బీసీల సమరభేరి వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: దేశంలో బీసీ గణన చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఈనెల 25న హైదరాబాద్‌లో జరగనున్న బీసీల సమరభేరి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగానికిపైగా బీసీలున్నారని తెలిపారు. బీసీలు అన్నిరంగాల్లో వెనకబడి ఉన్నారని తెలిపారు. బీసీలు ఆర్థిక, రాజకీయ, సామాజిక దోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. బీసీల సమరభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండోజు ఉపేంద్రాచారి, చిత్తారి సోమన్న, పైండ్ల యాకయ్య, నల్ల అవేత్‌కుమార్, తోట సురేష్, నలమాస విక్రమ్, బొల్లెపల్లి శ్రీనివాస్, కోలా సత్యం, పరశురాములు పాల్గొన్నారు.

ప్రియాంకగాంధీ గెలుపుపై సంబురాలు



సంబురాలు చేసుకుంటున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్/గార్ల: కేరళ రాష్ట్రంలోని వయనాడు పార్లమెంటరీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ నాలుగు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొందగా శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబురాలు జరిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్, శంషాద్ బేగం, హతీరామ్ పాల్గొన్నారు.

ప్రధానితో ప్రత్యక్షంగా అభిప్రాయాలు

మహబూబాబాద్ అర్బన్: నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 జనవరి 11, 12 తేదీల్లో జరిగే వికసిత్ భారత్ –యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీతో యువత తమ అభిప్రాయాలను ప్రత్యక్షంగా పంచుకునేందుకు గొప్ప అవకాశమని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ శనివారం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఈనెల 25నుంచి డిసెంబర్ 5వరకు అఖిల భారత డిజిటల్ క్విజ్ పోటీలతో ప్రారంభమవుతుందన్నారు. క్విజ్‌లో పాల్గొనే యువకుల వయస్సు 15నుంచి 29 ఏళ్లు మధ్య ఉండాలని, పూర్తి వివరాలకు httpr-://mybharath.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యతోనే సమాజ వికాసం

తొర్రూరు రూరల్: విద్యతోనే సమాజ వికాసం సాధ్యమని పోలెపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భీమా నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పోలెపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షర దీపోత్సవం నిర్వహించారు. విద్యా ప్రాముఖ్యతపై చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, శ్రీనివాసరావు, సుమలత పాల్గొన్నారు.

నల్లచట్టాలతో రైతులకు అన్యాయం

బయ్యారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలులోకి తెస్తున్న నల్లచట్టాలతో రైతులకు, కార్మికులకు అన్యాయం జరగనుందని వామపక్ష పార్టీల నాయకులు శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, చంద్రన్న, రాజన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్మికులకు జీవన భృతి చెల్లించాలి

చిన్నగూడూరు: అసంఘటిత రంగ కార్మికులకు రూ.7500 జీవన భృతి చెల్లించాలని చిన్నగూడూరు కార్మిక, ఉపాధికూలీ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు శనివరాం నిరసన చేపట్టారు. సమస్యలపై కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

కురవి: సీరోలు మండలం చింతపల్లి, కొత్తూరు (సీ) గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పాటలు పాడి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెరుగు రవీందర్‌గౌడ్, సత్యనారాయణ, యుగేందర్, నరేష్, రోజా, రాజలక్ష్మీ, కీర్తి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

డోర్నకల్: కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో సమగ్రంగా నమోదు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌నాయక్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న కుటుంబ సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను శనివారం ఎంపీడీఓ పరిశీలించారు.

రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా యాకయ్య



నెహ్రూసెంటర్: అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పైండ్ల యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు టి.రంగయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న ప్రకటించారు.

సద్వినియోగం చేసుకోవాలి

డోర్నకల్: రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పొందే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి నాగేశ్వర్‌రావు కోరారు. మండలంలోని చిలుకోడు గ్రామంలో శనివారం పశు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు పొందాలనుకునే వారు పశు వైద్యశాలలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి రాజేందర్, సూపర్‌వైజర్ రఘువీర్, ఐఎస్‌ఏ చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతుకు తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన జేరిపోతుల యాకయ్య తోటకు నీళ్లు పెట్టడానికి శనివారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. విద్యుత్ మోటార్ మొరాయించగా.. మరమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. యాకయ్యకు తీవ్ర గాయాలుకాగా ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

నిరసన తాత్కాలిక వాయిదా

తొర్రూరు: తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి తీరును నిరసిస్తూ కొద్ది రోజులుగా న్యాయవాదులు చేపడుతున్న నిరసన కార్యక్రమాలు తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈమేరకు తొర్రూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టులో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జడ్జి తీరుపై చర్చించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కె. ప్రవీణ్‌రాజు, ప్రతినిధులు విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, వెంకన్న, యాకాంబ్రం, ముకుందారావు, మధుసూదన్ పాల్గొన్నారు.

సామర్థ్యాలను పెంపొందించాలి

మహబూబాబాద్ రూరల్: విద్యాబోధన మెరుగుపరిచి తద్వారా విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈఓ ఎస్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని వేమునూరు ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఎంఈఓ శనివారం తనిఖీ చేశారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

కేసముద్రం: మండలంలోని మహమూద్‌పట్నం గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎర్రయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈమేరకు పిల్లల భోజనాన్ని, పరిసరాలను పరిశీలించాడు. అదే విధంగా మండలంలోని అన్నారం, కాట్రపల్లి, వెంకటగిరి గ్రామాల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

హాస్టళ్ల తనిఖీ

నర్సింహులపేట: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంప్ అండ్ డేస్ సందర్భంగా శనివారం తహసీల్దార్ చప్పిడి నాగరాజు మండల కేంద్రంలోని హాస్టళ్లను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

డోర్నకల్: పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో శనివారం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కస్తూర్బా పాఠశాల, ఎస్సీ బాలుర హాస్టల్, తహసీల్దారు కృష్ణవేణి కస్తూర్బా పాఠశాల, మైనారిటీ బాలికల కళాశాల హాస్టల్‌లో తనిఖీలు నిర్వహించారు.

వరికొయ్యలను కాల్చొద్దు

గంగారం: వరి పంట పూర్తియిన తర్వాత రైతులు పొలంలోని వరికొయ్యలను, గడ్డిని కాల్చొద్దని మండల వ్యవసాయాధికారి రాంబాబు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు ఇచ్చారు.

పండితులకు సన్మానం

డోర్నకల్: స్థానిక రైల్వే రాయాలయాన్ని సందర్శించిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన వేద పండితులను శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శివకుమార్, చౌదరి, రాజేష్, సర్వయ్య, కృష్ణమాచారి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి'

కురవి: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కడియం సత్యం అధ్యక్షతన జరిగింది. ఈనెల 25న మండల కేంద్రంలో, 26న జిల్లా కేంద్రంలో జరగబోయే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, మల్లయ్య, సామ పాపయ్య, మల్సూర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ సిబ్బందిని ఆదుకోవాలి'

డోర్నకల్: పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలను ఆదుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, అంగన్‌వాడీ హెల్పర్స్ నాయకురాలు కొండమ్మ కోరారు. శనివారం వారు మాట్లాడుతూ.. విధుల నుంచి తొలగించిన అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.2లక్షలు, ఆయాకు రూ.లక్ష, రూ.2వేల పింఛన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా నేటికీ అందడం లేదన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం ఆదుకోవాలనారు. మంత్రి సీతక్క స్పందించి పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు రిటైర్‌మెంట్ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ

గార్ల: దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శనివారం గార్లలో బీజేపీ యేతర పార్టీల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జేఏసీ నాయకుడు కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్మికులు సమ్మె చేసే హక్కు లేకుండా చేసిన బీజేపీ పార్టీపై కార్మిక సంఘాలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌కేఎం నాయకులు జడ సత్యనారాయణ, కట్టిబోయిన శ్రీనివాసరావు, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సక్రు, అజ్మీర వెంకన్న, సత్యవతి, వెంకన్న, ఈశ్వర్ లింగం, శంకర్, పెద్దవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- జిల్లా సంక్షేమ అధికారి శిరీష



మహబూబాబాద్ అర్బన్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి శిరీష అన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి శిరీష మాట్లాడుతూ డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్యారం, చెస్, షార్ట్‌పుట్, రన్నింగ్, ట్రైసైకిల్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. గెలుపొందిన వారికి డిసెంబర్ 3న బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, పీఈటీలు, పీడీలు కుమార్‌స్వామి, చాంప్లనాయక్, పుష్పలీల, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు బూర్ల ఉపేందర్, మలుసుర్, ఖాజ, రషీదా, యాకూబ్‌పాషా, వినోద్‌రెడ్డి, కృష్ణయ్య, సాగర్, ఉద్యోగులు రాజు, వెంకన్న, భిక్షపతి, వరప్రసాద్, ఉషారాణి పాల్గొన్నారు.